MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 25-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్






## సుడా జిల్లా గ్రంథాలయాల ద్వారా ప్రజలకు

# మెరుగైన సేవలు అందించాలి

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
-కార్యకర్తల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదు
-సంక్షేమ పథకాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు
-జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు
-మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగింపు
-ఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
-సుడా జిల్లా గ్రంథాలయ చైర్మన్ లకు నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

## మెయిన్ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం

- భారీగా ఎగిసిపడ్డ మంటలు.. భయాందోళనలో స్థానికులు
- స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు
- ఎస్సై పవన్ కుమార్ చొరవతో భూపాలపల్లి, చెన్నూరు నుంచి అగ్నిమాపక వాహనాలు
- కీలక ఫైల్స్, ల్యాప్‌టాప్‌లు, ఫర్నిచర్ దగ్ధం
- షార్ట్ సర్క్యూట్ కారణమా..? పోలీసుల దర్యాప్తు ప్రారంభం



## ఈనెల 27న కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన



### నేడు ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్‌లో

## కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు

కూకట్‌పల్లిలో బీఆర్ఎస్
భారీ కార్యకర్తల సమావేశం...
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

# మేడిగడ్డ ఎల్ అండ్ టి మెయిన్ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డలోని ఎల్ అండ్ టి మెయిన్ ఆఫీస్‌లో ఆదివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఆఫీస్‌లో ఉన్న కీలక ఫైల్స్, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ సామగ్రి, ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటంతో కొద్దిసేపట్లోనే మంటలు మొత్తం ఆఫీస్ రూమ్‌ను చుట్టుముట్టాయి. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీం స్థానికులు గమనించి వెంటనే రెస్క్యూ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్ మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించింది. అయితే రెస్క్యూ సిబ్బంది చేరుకునేలోపే ఆఫీస్ గది పూర్తిగా అగ్నికి ఆహుతైనట్లు సమాచారం.ఎస్సై పవన్ కుమార్ చొరవతో భూపాలపల్లి, చెన్నూరు నుంచి అగ్నిమాపక వాహనాలుజయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో అగ్నిమాపక సేవల కొరత మరోసారి బయటపడింది. మేడిగడ్డలోని ఎల్ అండ్ టి మెయిన్ ఆఫీస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో మండల కేంద్రంలో ఫైర్ ఇంజిన్లు అందుబాటులో లేకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేసింది. ప్రమాద తీవ్రత పెరుగుతున్న సమయంలో స్థానిక ఎస్సై పవన్ కుమార్ వెంటనే స్పందించి భూపాలపల్లి, చెన్నూరు ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజిన్లను రప్పించేందుకు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అత్యవసరంగా సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మండలంలో శాశ్వత ఫైర్ స్టేషన్ లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో సమీప ప్రాంతాలపై ఆధారపడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి భారీ ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాల్లో వెంటనే స్పందించేలా అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రమాదం వెనక కారణం ఏంటి..?**

మేడిగడ్డలోని ఎల్ అండ్ టి మెయిన్ ఆఫీస్‌లో జరిగిన అగ్నిప్రమాదం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రమాదంలో ఆఫీస్‌కు సంబంధించిన అనేక కీలక ఫైల్స్, రికార్డులు, ల్యాప్‌టాప్‌లు పూర్తిగా దగ్ధమవడంతో ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా ప్రమాదం జరిగిన సమయంలో కార్యాలయంలో సంబంధిత ఉన్నతాధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడం స్థానికుల్లో అనుమానాలకు దారితీస్తోంది. ఆఫీస్‌లో భద్రపరిచిన కీలక పత్రాలు అగ్నికి ఆహుతి కావడం వెనుక కేవలం షార్ట్ సర్క్యూట్ మాత్రమేనా..? లేక మరేదైనా కారణం ఉందా..? అనే కోణంలో కూడా చర్చ జరుగుతోంది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న రెస్క్యూ టీం మంటలను అదుపులోకి తీసుకొచ్చినా అప్పటికే విలువైన పత్రాలు పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం. ఘటనపై స్థానికులు పలు సందేహాలు వ్యక్తం చేస్తుండగా, పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి అసలు కారణాలు బయటపెట్టాలని స్థానికులు కోరుతున్నారు, పోలీసులు ప్రాథమికంగా షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నప్పటికీ, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.



# సుడా జిల్లా గ్రంథాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

ఖమ్మంలోని ఎస్‌ఆర్ గార్డెన్స్‌లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబాలకు ఆదివారం నిర్వహించిన అభినందన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి రాందాస్ నాయక్ కూనంనేని సాంబశివరావు లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని ముఖ్యంగా ఖమ్మం సూర్యాపేట జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు.సుడా జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు.2014 నుంచి 2023 వరకు రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి కోసం సాధించుకున్నామని గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేశారని ఆ పోరాటం చేసిన ఒక్క కార్యకర్తను కూడా మర్చిపోమని అన్నారు. యువజన విభాగం మహిళా కమిటీలు మండల నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 55 రూపాయలు ఉన్న సన్న బియ్యాన్ని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు.మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని రెండవ విడత ఇండ్ల మంజూరుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.53 లక్షల నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు.పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నా మని తెలిపారు.జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు.గ్రామ గ్రామానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు అందిస్తామని కార్యకర్తలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు.నిబద్ధత నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసుకురావాలని సూచించారు.ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.డిప్యూటీ సీఎం మంత్రి ఖమ్మం ఎంపీ సుడా చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

## ఏర్పాట్లను పర్యవేక్షించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, మే 24 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈనెల 27న తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. మంత్రి రాకను పురస్కరించుకొని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పర్యటన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. కైతలాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను, ఫతేనగర్ పరిధిలోని అమృత్ నగర్ తండాల్లో నివసిస్తున్న 62 మంది నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఇళ్లకు సంబంధించిన పత్రాలను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అధికారికంగా అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు, పార్టీ నాయకులకు సూచనలు చేశారు. మంత్రి రాక సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు శ్రీ హేమ దుర్గా భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో బండి రమేష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, జనసమ్మేళనం, ర్యాలీలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. మంత్రి పర్యటనతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊపు వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# అగ్రవర్ణాల నాయకులు రజక ప్రజాప్రతినిధులపై పక్షపాత ధోరణి ఆపాలన్న- కేతూరి శివన్న

**రజక సర్పంచ్ లపై దాడులను ఖండిస్తున్నామన్న- గోపి రజక**
**ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కావాలన్న - బుద్దారం శివకుమార్**



మహబూబ్నగర్, మే 24(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎలక్షన్స్ లో గెలుపొందిన రజక ప్రజాప్రతినిధులపై అనేక రకాలుగా దాడులు, మానసిక ఒత్తిడ్లు, అభివృద్ధికి ఆటంకాలు ఏర్పర్చుతూ ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్న అగ్రవర్ణాల నాయకులు ఇకనైనా ఆపాలని మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని బుద్ధ భవనంలో జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న,పట్టణ అధ్యక్షులు ఎస్ నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.రాజు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు.రజక సర్పంచ్ లపై దాడులను ఖండిస్తున్నాంద తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికైన రజక ప్రజాప్రతినిధులపై దాడులు కొనసాగిస్తే ప్రభుత్వం బాధ్యత వహించాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు.ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కావాలి ప్రజలచేత ఎన్నుకోబడిన రజక సర్పంచ్ లుగా గ్రామాల్లో సుపరిపాలన అందిస్తున్న తరుణంలో అన్ని వర్గాల ప్రజలు చేయుతనందించి రాజ్యాంగ బద్దంగా పాలన అందిస్తున్న నాయకులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ అన్నారు. ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు ఆలూరి బీమన్న, నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మడివాల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సి. సతీష్, జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్,పట్టణ ప్రధాన కార్యదర్శి మైబు,కె.యాదయ్య ,సిహెచ్ ఆంజనేయులు, చెన్నంగారి విజయ్,దళిత నాయకులు దానియాల్ పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



క్రైమ్ మిర్రర్ వలిగొండ: తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని రెడ్డి సంఘం వలిగొండ మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి ప్రధాన కార్యదర్శి జక్క సుధాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంఘం మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలకు కార్పొరేషన్ లు ఉన్నట్లే రెడ్డి కులస్తులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. మండలంలో రెడ్డి సంఘం సభ్యులు తమ గ్రామాల్లో సభ్యత్వాలను త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి, పనుమటి మమత, పాశం సత్తిరెడ్డి,జక్క జంగారెడ్డి,సోలిపురం సాగర్ రెడ్డి,మెట్టు కొండల్ రెడ్డి,ఫైళ్ళ మల్లారెడ్డి,మన్నెం వెంకట్ రెడ్డి,భీమిడి వెంకటరెడ్డి, అనంతరెడ్డి, సంజీవరెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి

**రైతుల నుండి హమాలీల పేరుతో సుతిలి పేరుతో వసూలు చేస్తున్న ం అక్రమ వసూళ్లను అరికట్టాలి**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, మే 24(క్రైమ్ మిర్రర్) సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతు బాంధవుడు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ధాన్యం సేకరణలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సుతిలి,గోనె బస్తాలు మరియు హమాలి కూలీల డబ్బులను రైతులకు ఉచితంగా అందిస్తుంటే పట్టి డబ్బులను తెలంగాణ రైతాంగానికి అందించకుండా, తిరిగి రైతుల దగ్గర నుంచే క్వింటాలుకు ?40 చొప్పున హమాలి డబ్బులు వసూలు చేస్తూ,సుతిలి కూడా మీరే తెచ్చుకోవాలని రైతులకు చెప్పడం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగాన్ని దగా చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు మంచినీరు టెంట్ లాంటి కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయకుండా రైతుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసుకుంటూ నిలువు దోపిడీకి పాల్పడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు అధికారుల తీరు వెంటనే మార్చుకోకపోతే రైతులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దానోజు వెంకటాచారి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహా గౌడ్,చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్, ఉపసర్పంచులు బండమీది కిరణ్,ఎలిజాల శీను,మెరుగు సైదులు మండల ఉపాధ్యక్షులు కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్, కార్యదర్శిలు కోడూరు బీరప్ప, నర్రి లక్ష్మీనరసింహా, పార్టీ సీనియర్ నాయకులు భూసా శీను,అంతటి సురేష్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కాట్కూరి శ్రీకాంత్ గౌడ్,మొగుదాల సురేష్ గౌడ్ మొగుదాల శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# కాల్వపల్లి గ్రామ కొనుగోలు కేంద్రం సమీపంలో భారీ అగ్నిప్రమాదం



ఆత్మకూరు(ఎం),మే24/క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని కాల్వపల్లి గ్రామం ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. మంటలు అదుపులోకి రాకపోవడంతో గ్రామస్థులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడంతో వరి ధాన్యానికీ ఎలాంటి హాని జరగలేదు. ఈ అగ్ని ప్రమాదం కరెంటు తీగలు గాలికి ఒకదానికొకటి అల్లుకుని మిరుగులు నేలపై చిల్లడంతో గాలికి చిన్న చిన్నగా మంటలు చెలరేగి ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు వచ్చాయి.

# ఘనంగా పీసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ లు మబ్బు రామరాజు, మాక్బుల్, రమాకాంత్ రెడ్డి, కోడెల గణేష్ యాదవ్, నాయకులు చిన్న, నాని యాదవ్, సోఫి,జమ్ముల శ్రీకాంత్, శేఖర్, ఆరిఫ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్, కరణ్, పరశురామ్, మహేష్, శ్రీశైలం, కృష్ణ, శివ, కుర్మయ్య, రెహానా, ముక్తధర్, పరశు రామ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకి మెరుగైన సేవలు అందించాలి

**సీనియర్ సివిల్ కోర్టు జడ్జీ జి సబిత**



క్రైమ్ మిర్రర్ వలిగొండ: మండల లీగల్ సర్వీస్ అథారిటీ రామన్నపేట ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని రామన్నపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ మానసిక వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు,వారికి అందిస్తున్న సేవలు, సంరక్షణ విధానాలపై ఆరా తీసి పరిశీలించారు.వారికి నాణ్యతతో కూడిన భోజనం,పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం ఆశ్రమంలోని రిజిస్టర్లు, సంబంధిత డాక్యుమెంట్లు పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జ్లు మీనాక్షి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.అలాగే వలిగొండలోని శాంతి నిలయం ఆశ్రమాన్ని కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు

క్రైమ్ మిర్రర్



## గత ప్రభుత్వంలో చెరువుల అభివృద్ధి పేరుతో దోపిడీ

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గంలో గత పదేళ్ళ అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి చేయని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా మాట్లాడడంపై నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పోచమ్మ కుంట వద్ద ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలు కేవలం తన పాత వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని మండిపడ్డారు. ఎన్నికల ముందు బడంగ్‌పేట్ పరిధిలో గ్రీన్ జోన్ ఎత్తివేశామంటూ ఒక నకిలీ (ఫేక్) జీవోను చూపి, ఓట్ల కోసం స్థానిక ప్రజలతో సన్మానాలు చేయించుకున్న ఘనత సబితా ఇంద్రారెడ్డిది. నాడే గ్రీన్ జోన్ సమస్య తీరిపోతే, మొన్నటికి మొన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వద్దకు వెళ్లి అదే గ్రీన్ జోన్ సమస్యను పరిష్కరించాలని ఎందుకు వినతిపత్రం ఇచ్చారు, నాడు అధికార గర్వంతో ప్రజలను మోసం చేసి నేడు తన ద్వంద్వ వైఖరికి బడంగ్‌పేట్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఎమ్మెల్యే నాటకాలను ఇక నమ్మరని హెచ్చరించారు. చెరువుల అభివృద్ధి పేరుతో నియోజకవర్గంలో సబితమ్మ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారని ధ్వజమెత్తారు. ఎలాంటి అర్హతలు లేని తన సొంత అనుచరులను రాత్రికి రాత్రే కాంట్రాక్టర్లుగా మార్చి, నిధులు దోచిపెట్టారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధుల్లో భవన నిర్మాణ వ్యర్థాలను (మట్టి, సిమెంట్ వ్యర్థాలు) కుమ్మరించి, చెరువులను నాశనం చేసింది సబితమ్మ అనుచరులు కాదా అని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ నాయకులను, సామాన్య ప్రజలను కనీసం మాట్లాడనీయకుండా అణచివేసిన చరిత్ర అని, మహేశ్వరం చెరువుల సుందరీకరణ పనుల్లో, కాంట్రాక్టుల్లో ఎలాంటి అవినీతి జరగలేదని భావిస్తే వాటిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ లేఖ రాసే దమ్ము, ధైర్యం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఉందా అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ లీడర్ల అవినీతి అక్రమాలు, గణకార్యాలు ఎక్కడ బయటపడతాయోననే భయంతోనే నోరు మెదపడం లేదని విమర్శించారు. ?సగం సగం పనులను ప్రారంభించి, ఆ నెపం కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే చౌకబారు రాజకీయాలు మానుకోవాలని, నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పారదర్శకమైన అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.

## నేడు ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్‌లో కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు

కూకట్ పల్లి, మే 24 (క్రైమ్ మిర్రర్) :కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యకర్తల సమావేశాల్లో భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 మే 25వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు కూకట్‌పల్లిలోని ఎన్కెఎన్ఆర్ గార్డెన్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కే.టీ. రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు కె. నవీన్ కుమార్, శంభీపూర్ రాజుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, పార్టీ ముఖ్య నేతలు హాజరుకానున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. పార్టీ బలోపేతానికి కీలక సమావేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత విస్తృతంగా చేపట్టేందుకు ఈ సమావేశం వేదిక కానుందని నాయకులు పేర్కొంటున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఈ సమావేశంపై భారీ ఉత్సాహం నెలకొంది.

# వివోఏ ల సమస్యల పరిష్కారం కోసం సమ్మె

క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర జె ఏ సి వి వో ఏ ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సమాఖ్య ఇచ్చిన పిలుపుమేరకు వలిగొండ మండల వి వో ఏలు మే 18 నుండి సమస్యల పరిష్కారానికై సమ్మె నోటీసు అందజేసి వారం రోజులుగా మండల సమాఖ్య ముందు వలిగొండ మండల నిరవధిక సమ్మెలో పాల్గొని తమ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వానికి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ సమ్మెను నిర్వహించడం జరుగుతున్నది వలిగొండ మండల కేంద్రంలో దాదాపుగా 57 వివోఏలు పనిచేస్తున్నారని వివోఏలకు పనిభారం తప్ప పని సమయం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పనికి వివోఏలను వాడుకుంటూ వివోఏలు 32 రకాల పనులను నిర్వహిస్తూ ఉన్నారని వారికి కనీస వేతనం కల్పించాలని వారి డిమాండ్ల సాధనకై ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఆదివారం రోజు పత్రికా మిత్రుల సమావేశంలో వారి సమస్యలపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయత్ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క వెంటనే స్పందించి మి డిమాండ్లపై సానుకూలంగా పరిష్కరించాలని వారు



కోరారు.వివో ఏల పని భారం ఎక్కువగా ఉండి పనికి తగిన వేతనం లేకపోవడంతో వారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఐదు వేల రూపాయల వేతనంతో వారి రవాణా ఖర్చులకు కూడా సరిపోవడం లేదని వారు తెలిపారు.వివో ఏ లకు కనీస వేతనం 20 వేల రూపాయలు అందించాలని వివోఏలకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య భద్రత కల్పిస్తూ వారి పని సమయాన్ని తగ్గించాలని వారు కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి పనికి మమ్ములను వాడుకుంటూ 32 రకాల పనులను తమ చేయించుకుంటూ తమకు కనీసం సెల్ ఫోన్ వసతి కల్పించక పోవడంతో తమ సొంత ఫోన్లో రీఛార్జి చేసుకొని సెల్ ఫోన్ తో పలు రకాల





పనులు,నిర్వహిస్తున్నామని పని భారం మాది పేరు సీసీలది అని మేము చేసిన పనికి గుర్తింపు లేదని మేము చేసిన పనికి ఐడి నెంబర్ ఇచ్చి గుర్తింపుని ఇచ్చి మమ్ములను ఒక ఉద్యోగులుగా గుర్తించి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సమ్మె లో వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివోఏల మండల అధ్యక్షురాలు చేగూరి బాలమణి,కార్యదర్శి మద్దెల ఇందిర, వివోఏలు పైసలు రాణి,శిష్టి పద్మ,నారీ వైష్ణవి,కదిరేని ఉమాదేవి,బొడ్డుపల్లి రమణ,పారిజాత, అన్నేపర్తి బిక్షం, జనగామ సైదమ్మ, బత్తిని వనజ, బందారపు ధనుంజయ సలబాద్రి పద్మ పంతుల లలిత పూదూరు నవనీత ఇంజమూరి మల్లేశం వివిధ గ్రామాల మహిళల సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

# రైతు కన్నీళ్లపై ప్రవహిస్తున్న మిషన్ భగీరథ నీళ్లు..!!

- 8 ఏళ్లుగా మరమ్మత్తులే లేని మిషన్ భగీరథ పైప్‌లైన్
- బంజరైన భూమి...స్పందించని అధికారులు
- నష్టపరిహారం అడిగితే అధికారుల దురుసు వైఖరి
- జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని రైతు విజ్ఞప్తి

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ శివారులోని రైతు నీలారపు రాజయ్యకు చెందిన సర్వే నంబర్ 313లో ఉన్న 23 గుంటల వ్యవసాయ భూమిలో గత 8 సంవత్సరాలుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కొనసాగుతోంది. పైప్‌లైన్ నుంచి నిరంతరం నీరు లీకవడంతో ఆ భూమి పూర్తిగా సాగుకు అనర్హంగా మారిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు సంవత్సరానికి రెండు పంటలు పండించే ఆ భూమి ప్రస్తుతం బంజరు



భూమిగా మారిపోయిందని రాజయ్య వాపోయారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా పొలమంతా బురదమయంగా మారి వ్యవసాయ పనులు చేయడం అసాధ్యంగా మారిందన్నారు. దీంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని, ఎనిమిదేళ్లుగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇదే లీకేజీ వల్ల గ్రామానికి సరఫరా అవుతున్న తాగునీరు కూడా కలుషితమవుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బురద నీళ్లు వస్తుండటంతో ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, పైప్ మరమ్మత్తులు చేయకపోగా నష్టపరిహారం కూడా ఇవ్వబోమంటూ నిర్లక్ష్యంగా మాట్లాడి వెళ్లిపోయారని రైతు ఆరోపించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, రైతు జీవనోపాధి రెండూ ప్రమాదంలో పడినా అధికారులు స్పందించకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతుకు తగిన నష్టపరిహారం అందించడంతో పాటు పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణకు రూ.583 కోట్లు మంజూరు పట్ల హర్షం..!

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం...!

### ఇది శుభ పరిణామం..!

### కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,

క్రైమ్ మిర్రర్ :కొందుర్గు :-షాద్ నగర్ నియోజకవర్గ చరిత్రలో ఇదొక మైలురాయి అంశమని కనివిని ఎరుగని రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర మంత్రులు జిల్లా ఎమ్మెల్యేల కృషి ప్రశంసనీయమని కుందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు, పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి ప్రశంసించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాలాభిషేకం పెద్ద ఎత్తున చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నినాదాలు చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.587 కోట్లను మంజూరు చేసిన సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు సందడి చేశారు.



ప్రభుత్వం 587 కోట్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మ్మెల్యే శంకరన్నకు పాలాభిషేకం చేసి మా కొందుర్గు మండల రైతాంగం తరుపున ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పాలాభిషేకం చేసిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు కోవురి పురుషోత్తం రెడ్డి, నాయకులు బాలరాజ్ గౌడ్,జితేందర్ రెడ్డి, నాళమోని శ్రీధర్,రాయికల్ శ్రీనువాస్,సుదర్శన్ గౌడ్ జాకారం శేఖర్ జాక్ నాయకులు వెంకట్రామ్ రెడ్డి కరుణాకర్,జనార్దన్ సర్పంచులు శ్రీను నాయక్,గోపాల్ నాయక్, కనకమామిడి అంజన్, రమేష్, రాజుకుమార్,అమర్ నాథ్ రెడ్డి,యాదయ్య తదితరులు పాల్గొన్నారు ..




## తులసి హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ మే 24 :** మునుగోడు మండలం పలివెల గ్రామంలో నల్గొండ తులసి హాస్పిటల్ చైర్మన్ మాలే సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేశామన్నారు.. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.సుమారు 232 మంది గ్రామ ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామాల్లో నిర్వహించడం ద్వారా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.వైద్య సేవలు అందించడంలో తులసి హాస్పిటల్ మేనేజ్మెంట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వైద్య బృందం ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు సూచించారు.డాక్టర్ వెంకట్,డాక్టర్ సురేష్,తోట నరసింహాచారి,పలివెల సర్పంచ్ గజ్జల ధనలక్ష్మిబాలరాజు ,ఉపసర్పంచ్ చెరుకు సునిత సైదులు,వార్డు మెంబర్లు,అనగంటి కృష్ణ,బత్తుల శేఖర్, నాతి రాము,బత్తుల వెంకన్న మాజీ ఉప సర్పంచ్ జాల వెంకట్ రెడ్డి మరియు తులసి హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ ఎరుకొండ నాగరాజు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఖాదర్ బాబాకు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతల స్వీకారం

### పఠనాసక్తి పెంపొందించేలా లైబ్రరీలను తీర్చిదిద్దాలని సూచన



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన ఎండీ ఖాదర్ బాబాను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ 2843) ఖమ్మం జిల్లా కమిటీ సన్మానించింది. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చైర్మన్ చాంబర్ లో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, జర్నలిస్టు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు నలుబోల మధులత, అర్షద్, యూనియన్ నాయకులు కొరకొప్పుల రాంబాబు, తదితరులు చైర్మన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ జ్ఞాపిక, డైరీని అందజేసి శాలువ కప్పి సన్మానించారు. పఠనాసక్తిని పెంపొందించేలా జిల్లాలోని గ్రంథాలయాలను తీర్చిదిద్దాలని సూచించారు. పత్రికలన్నీ గ్రంథాలయాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రంథాలయాల్లో వసతులు మెరుగుపర్చాలని, డిజిటల్ లైబ్రరీలుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

## బ్రహ్మపురి కాలనీ అధ్యక్షుడిగా మాధ శంకర్ గౌడ్ ఎన్నిక



**క్రైమ్ మిర్రర్ వలిగొండ;** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో పులి గుర్తు అభ్యర్థి మాద శంకర్ గౌడ్ కు 145 ఓట్లు వచ్చాయి.తన సమీప ప్రత్యర్థి చారికి 104 వచ్చాయి,41 ఓట్ల మెజారిటీతో చారి పై మాద శంకర్ గౌడ్ గెలుపొందారు.ఈ సందర్భంగా మాద శంకర్ గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మపురి కాలనీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన కాలనీవాసులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌తో పోచమ్మ కుంట అభివృద్ధి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ నాదర్‌గుల్ డివిజన్ అల్మాస్‌గూడ పోచమ్మ కుంట వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. ఎస్ఎన్‌డీపీ నాలాల అభివృద్ధి, అవుట్‌లెట్‌ల నిర్మాణం, కొత్త కాలనీలకు డ్రింకింగ్ వాటర్ లైన్లు, రిజర్వాయర్లు, డ్రైనేజ్ వ్యవస్థలు, రోడ్ల నిర్మాణం వంటి పనులను ప్రత్యేక నిధులతో పూర్తి చేశామని తెలిపారు. కాలనీల ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టామని చెప్పారు. పోచమ్మ కుంట సహా పలు చెరువుల వద్ద వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోమటికుంట అభివృద్ధి పనులు టెండర్ సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పోచమ్మ కుంట వద్ద సుమారు మూడు కోట్ల రూపాయలతో వాకింగ్ ట్రాక్, రైలింగ్, ఓపెన్ జిమ్, పిల్లల ఆట స్థలాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కాలనీ ప్రజలకు పూర్తిస్థాయి సౌకర్యాలు అందించే బాధ్యత తమదేనని మరోసారి స్పష్టం చేశారు. రాష్ట్ర రాజకీయాలపై స్పందిస్తూ, ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నేతలను విమర్శించడంలోనే కాలం గడుపుతున్నారని విమర్శించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే చంద్రశేఖర్ రావు, హరీష్ రావు, కే.టి. రామారావులను టార్గెట్ చేస్తున్నారని అన్నారు. ఫార్మాసిటీ అంశంపై మాట్లాడుతూ, గతంలో ఫార్మాసిటీ కోసం సేకరించిన 14 వేల ఎకరాల భూములపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకపోతే రైతులకు భూములు తిరిగి ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని, ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు నమ్మకం తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి దిశ తప్పకూడదని, ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, సుర్ణగంటి అర్జున్, తుఫాన్ రెడ్డి, అశోక్, సత్తిరెడ్డి, ముత్యం రెడ్డి, కోటగిరి జంగయ్య, మహిళా నాయకురాలు నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 7 వరోజు కొనసాగిన వివోఏల సమ్మె దీక్షలు

### వివోఏ సమస్యలు పరిష్కారం అయ్యేదాక పోరాటం కొనసాగిస్తాం

### వివోఏ జేఏసి జిల్లా అధ్యక్షురాలు మోలుగురి శిరీష




**ఆత్మకూరు(ఎం),మే24/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు మండల మహిళ సమాఖ్య కార్యాలయం ఎదుట మహిళ సంఘాలలో గ్రామ సంఘాలకు అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వివోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన సమ్మె 7 వరోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయం ఆదివారం 7వ రోజు నిరసన దీక్షలో వివోలు కూర్చున్నారు. ఈ సందర్భంగా వివోఏ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు మోలుగురి శిరీష మాట్లాడుతూ వివోఏలకు కనీస వేతనం 20వేలు చేయాలి.ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి. అర్హులైన వివోఏలకు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలి.58 జీవోను సవరించి న్యాయం చేయాలి అని డిమాండ్ చేసారు.తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేసేదాకా పోరాటం కొనసాగిస్తామని అన్నారు.ఈ దీక్షల్లో వివోఏ జేఏసి నాయకులు మేడి రామ్ లక్ష్మణ్,వేముల నర్సింహ్మా,గౌరెంకల నిర్మల, సుదగాని సూరమంభ,పోలేపాక భాగ్యమ్మ,కే శ్రీనివాస్,పి సునీతా,నోముల సరిత,యాస మహేశ్వరీ,ప్రమీల, శ్యామల, లావణ్య,బూడిద సుచరిత,ఎం జయమ్మ,మౌనిక,ఉపేంద్ర, నాగరాణి, తదితరులు కూర్చున్నారు.

# ఎల్లమ్మబండలో నేడు ఘనంగా హిందూ సమ్మేళనం

### జన్మభూమి కాలనీలో సాయంత్రం 5:30 గంటలకు నిర్వహణ

### హిందూ సమాజ ఐక్యతకు పిలుపునిచ్చిన నిర్వాహకులు



**కూకట్ పల్లి, మే 24 (క్రైమ్ మిర్రర్) :**కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రాంతంలోని జన్మభూమి కాలనీలో నేడు సాయంత్రం 5:30 గంటలకు హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు హిందూ సమ్మేళన సమితి ఉపాధ్యక్షుడు బి. నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యారణ్యం వేదపాఠశాల వ్యవస్థాపకులు మడుగుల శశి భూషణ శర్మ సోమయాజి హాజరుకానున్నారని వెల్లడించారు. హిందూ నాయకురాలు లావణ్య చౌదరి ఈ కార్యక్రమానికి హిందువులందరినీ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ "ధర్మాన్ని రక్షించే వారిని ఆ ధర్మమే రక్షిస్తుంది" అనే భావనతో ప్రతి హిందువు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కులాలు, ప్రాంతాలు, రాజకీయ పార్టీలు వేరైనా మనమంతా హిందువులమే అనే ఐక్యతా భావంతో జీవించినప్పుడే దేశాన్ని, ధర్మాన్ని, దేవాలయాలను కాపాడుకోగలుగు తామని పేర్కొన్నారు. హిందూ సమాజం పట్ల ప్రతి ఒక్కరిలో గౌరవభావం, అంకితభావం పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజ ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందువులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. రామ్ మోహన్, కె. యాదగిరి, ఎం. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన "శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్

### ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, మే 24 (క్రైమ్ మిర్రర్) :**హైదరాబాద్ నగరంలోని కొండాపూర్ బొటానికల్ గార్డెన్ రోడ్ వద్ద నూతనంగా నిర్మితమైన "శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్", "శుభమ్ గ్రాండ్ టేక్ ఏ వే అండ్ కేటరింగ్" సంస్థల ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి డా. యాళ్ళ వరప్రసాద్, ఎం. వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె. లక్ష్మణ్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, అఖిల భారత చిరంజీవి యువత నాయకుడు రవణం స్వామి నాయుడు పాల్గొన్నారు."

**యువ పారిశ్రామికవేత్తలకు మా పూర్తి ప్రోత్సాహం"**

ఈ సందర్భంగా జనసేన నాయకుడు ప్రేమ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో ప్రజలకు ఒకేచోట ఆతిథ్యం, విందు, వినోదం, కుటుంబ వేడుకలకు అవసరమైన సమగ్ర సౌకర్యాలు అందించే లక్ష్యంతో ఈ సంస్థలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆలోచనలతో ముందుకు రావడం స్థానిక ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ "శుభమ్ గ్రాండ్" సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తమ ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పోలెబోయిన గోపి కృష్ణ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రారంభోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### - ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:**ధాన్యం కొనుగోల్లను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు.చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి, సుంకేనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లారీల రవాణా, హమాలీల అందుబాటు, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.బ్రహ్మణవెల్లంల, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యతతో వరి సాగు పెరిగింది.ధాన్యం కొనుగోలు చేసిన 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని, రైతు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు.ఎమ్మెల్యే వెంట డిసిసిబి నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు పున్న కైలాస నేత, ఎమ్మార్వో విజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్,పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,నర్రా మోహన్ రెడ్డి,సర్పంచ్ లు సర్పంచ్ సాగర్ల భానుశ్రీ బిక్షం,ఆవుల సునీత యాదయ్య,కౌన్సిలర్ ఏర్పుల పరమేశ్, ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, అదనపు ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి, గుండ్రాంపల్లి ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ,నాయకులు నర్రా మోహన్ రెడ్డి, గుండెబోయిన సైదులు,ఆవుల యాదయ్య, ఇబ్రహీం, బొబ్బలి రాంరెడ్డి, తదితరులున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 15 ఏండ్ల తరువాత మళ్ళీ కలిసిన 2010-11 టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహం కాలం మారింది.. వయసు పెరిగింది.. కానీ 'స్నేహం' మాత్రం అక్కడే ఆగింది!



**ఆత్మకూరు(ఎం),మే 24/క్రైమ్ మిర్రర్:** భూమి గుండ్రంగా ఉందో లేదో తెలియదు కానీ.. సరిగ్గా 15 ఏళ్ల క్రితం విడిపోయిన స్నేహాలు మాత్రం మళ్లీ ఒకే చోట కలిశాయి.యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మానసా విద్యా మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 2010-11 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అత్యంత కోలాహలంగా, భావోద్వేగాల మధ్య జరిగింది. మొదటగా బ్యాచ్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రులు కంది శశిధర్ రెడ్డి, రావుల నాగరాజుల చిత్రపటాలకు పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు విద్యార్థులు అంత కలిసి జ్యోతిని ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. 15 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత క్లాస్‌మేట్స్ అందరూ ఒకే వేదికపైకి రావడంతో స్కూల్ రోజులు మళ్లీ కళ్లముందు కదలాడాయి. ఈ సమ్మేళనంలో విశేషం ఏమిటంటే.. ఎవరి జీవితాల్లో వాళ్లు ఉద్యోగాలు, వ్యాపారాలు, పెళ్లిళ్లతో బిజీగా ఉండి, సమాజంలో రకరకాల హోదాల్లో ఉన్నప్పటికీ.. ఇక్కడ మాత్రం అవన్నీ పక్కన పెట్టేశారు. మళ్లీ పాత రోజుల్లోకి వెళ్లిపోయి ఒకరినొకరు పేరు పేరునా పిలుచుకుంటూ.. ఆనాటి అల్లరి పనులు, క్లాస్ లీడర్ల గొడవలు, బెంచ్ వెనుక దాక్కుని తిన్న లంచ్ బాక్సుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ, ఈ స్నేహం జీవితాంతం ఇలాగే కొనసాగాలని మిత్రులందరూ ఒకరికొకరు హత్తుకుని ప్రతినబూనారు. గత జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ, ఏరా, ఒరేయ్ అనే పిలుపులతో మళ్ళీ చిన్న పిల్లలుగా మారిపోయి, జ్ఞాపకాల గుర్తుల కోసం సెల్ఫీలు దిగుతూ రోజంతా ఎంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి, సినియర్ ఉపాధ్యాయులు సామ భూపాల్ రెడ్డి,బిఏంఅర్ఎస్ అధినేత బొప్పిడి మల్లారెడ్డి, కరస్పాండ్ రాఘవేందర్ రెడ్డి ,ఎండీ మధార్, వెంకటేశం, సంతోష్,ఆనంద్, లత,నిర్మల,పూర్వ విద్యార్థులు రమేష్ రెడ్డి,లింగస్వామి, నాగరాజు,సతీష్, ఫయాజ్, సాయి,భగవాన్ రెడ్డి,నవీన్, పవన్, మధు,శశి, శ్రీకాంత్, లత,కల్యాణి, శ్రీలత, సోని, అఖిల, సౌజన్య,మౌనిక,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గంలో భ్రష్టు పట్టిపోయిన ప్రభుత్వ పరిపాలన

### మొద్దునిద్ర పోతున్న అధికారులు

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

### కల్లూరు రామచంద్రారెడ్డి



**ఆత్మకూరు(ఎం),మే24/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ పరిపాలన ఎంత దారుణంగా భ్రష్టు పట్టిపోయిందో, ఇక్కడి అధికారులు ఎంత మొద్దునిద్ర పోతున్నారో ప్రజలందరికీ వివరించడానికే పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి.ఆదివారం రోజు పత్రిక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం యాదగిరిగుట్టకు రావడం ఇది ఐదో సారి. ముఖ్యమంత్రి రావడం వల్ల ఆలేరు నియోజకవర్గానికి, జిల్లా అభివృద్ధికి ఒక రూ.400 నుండి 500 కోట్ల నిధుల వరాలు ప్రకటిస్తారని, రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం ఇస్తారని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.కానీ ఏం జరిగింది? అధికారుల ప్రోటోకాల్ లోపం వల్ల సీఎం గారు ఒక్క మాట కూడా మాట్లాడకుండా, కనీసం మొహం చాటేసి వెనుదిరిగారు. ఇది ఆలేరు నియోజకవర్గ ప్రజల ఆశలపై చన్నీళ్లు చల్లడమే కాదు... వారిని ఘోరంగా అవమానించడమే!" "నేను ఈ జిల్లా అధికారులను, ఇక్కడి అధికార పక్ష నేతలను సూటిగా అడుగుతున్నాను... దేశ చరిత్రలో ఎక్కడైనా ఒక ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండ్ అయిన తర్వాత, అధికారుల కోసం 15 నిమిషాల పాటు చాపర్‌లోనే ఎండలో ఎదురుచూసిన దౌర్భాగ్యపు దాఖలాలు ఉన్నాయా? ముఖ్యమంత్రి పదవి అంటే మీకు అంత చులకనా? అంత నిర్లక్ష్యమా?జిల్లా యంత్రాంగం, కలెక్టర్ నుంచి కింది స్థాయి అధికారుల వరకు... అందరూ స్థానిక ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే భజనలో తరిస్తూ, అసలు సీఎం ఎక్కడ దిగుతున్నారో కూడా తెలియని సోయి లేకుండా నిద్రపోయారు.'యథా రాజా.. తథా ప్రజా అన్నట్లు, పాలకులకు పట్టింపు లేకపోతే అధికారులు ఇంతకంటే ఎలా తగలడతారు? ఇలాంటి అధికారులు యాదాద్రి భువనగిరి జిల్లాకు అవసరమా అని అడుగుతున్నాను." "జిల్లాలో ల్యాండ్ మాఫియా, క్రషర్ మాఫియా తోకలాడిస్తుంటే అధికారులు కాపలాగా వ్యవహరిస్తున్నారు.'కంచే చేను మేసినట్టు' ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులకు మారారు. మా దగ్గర పక్కా ఆధారాలు ఉన్నాయి.యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలోని ఒక సర్వే నెంబర్‌లో ఉన్న 726లో ప్రభుత్వ భూమిని ఒక కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సంస్థ కాజేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు? పూర్తి డేటాతో సహా మేము స్వయంగా 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేసి రెండు నెలలు దాటినా ఇప్పటివరకు చప్పుడు లేదు. 'చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు' మా ఫిర్యాదులను బుట్టదాఖలు చేశారు.చల్లూరు గ్రామంలోని సర్వే నెంబర్ 324లో ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా క్రషర్ నడుపుతున్నారు. ప్రభుత్వ ఆదాయం కొల్లగొడుతున్నారు అని ఆధారాలు ఇచ్చినా కనీసం ఆ అక్రమ క్రషర్ వైపు కన్నెత్తి చూసిన అధికారి లేదు. హైదరాబాద్ ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న అక్రమ క్రషర్లను అక్కడి అధికారులు తోకలు కత్తిరించి కూల్చేస్తుంటే... మరి యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు ఇక్కడి అక్రమార్కులకు ఎందుకు కొమ్ముగాస్తున్నారు? మీకు అందుతున్న వాటాలెంత? మీ జేబులు ఎంతలా నిండుతున్నాయి?" "యాదాద్రి భువనగిరి జిల్లాలో దేవుడి వరమిచ్చినా పూజారి వరమివ్వనట్టు' తయారైంది పరిస్థితి. అటు దేవుడికి శాంతి లేదు, ఇటు రైతుకు న్యాయం లేదు. ఐదు సార్లు వచ్చిన రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిన పనులను ముందుకు తీసుకెళ్లడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. రూ. 200 కోట్ల పనులు నిధులు లేక నత్తనడకన సాగుతున్నాయి.ఇక రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతోంది.రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లో అల్లాడిపోతున్నారు. మక్కా(మొక్కజొన్న)లోడుతో లారీలు రోడ్లపై బారులు తీరినా పట్టించుకునే నాథుడే లేడు. బస్వాపురం రిజర్వాయర్, గంధమల్ల రిజర్వాయర్ పనులు పడకేసాయి.ముంపు బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా వారి ఉసురు పోసుకుంటున్నారు." కాబట్టి, మేము ఈ పత్రిక విలేకరుల సమావేశం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని డిమాండ్ చేస్తున్నాం.'రోగం ఒకటైతే మందు ఇంకొకటి వేసినట్లు' కాకుండా...వెంటనే యాదాద్రి భువనగిరి జిల్లాపై ప్రత్యేక ఫోకస్ పెట్టండి.అధికార పక్ష నేతల భజనలో మునిగి తేలుతూ, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ, అక్రమార్కులకు తొత్తులుగా మారిన అధికారులపై తక్షణమే వేటు వేయాలి. బాధ్యులైన వారిని సస్పెండ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలి.అలాగే ఆలేరు నియోజకవర్గానికి పెండింగ్ నిధులు విడుదల చేసి, ఇక్కడి రైతాంగాన్ని, ప్రజలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో...మీ పరిపాలనపై ప్రజల పక్షాన పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తాం, రోడ్ల మీదకు వచ్చి ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాం!"...

**అన్న కల్లూరు రామచంద్రారెడ్డి.**

# రాజేంద్రనగర్ భవిష్యత్తు, ప్రాంత అభివృద్ధి యువత చేతుల్లోనే ఉంది

**- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలు**

**- భారీగా బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు**



గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ భవిష్యత్తు, ప్రాంత అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలు అన్నారు. కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో సాయిబాబానగర్, స్టేషన్ బుద్వేల్ ప్రాంతానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువకులు గులాబీ కండువా కప్పుకోని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి సబితాఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ భవిష్యత్తు, ఈ ప్రాంత అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందన్నారు. కాటేదాన్, సాయిబాబానగర్ స్టేషన్ బుద్వేల్ ప్రాంతం నుంచి ఇంతటి భారీ సంఖ్యలో యువశక్తి బీఆర్ఎస్ పార్టీలోకి రావడం చూస్తుంటే చాలా గర్వంగా ఉందన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురావాలన్నా, ప్రజా సమస్యలపై పోరాడాలన్నా యువత పాత్రే కీలకమని పార్టీలో చేరిన ప్రతి ఒక్క యువకుడికి ఏ కష్టం వచ్చినా ఏ సమస్య ఎదురైనా మీ వెనుక ఉంటామన్నారు. యువతకు ఒక పవర్‌ఫుల్ సపోర్ట్‌గా మీ ప్రతి అడుగులో తోడుగా నిలబడతామన్నారు. మనమంతా ఒక కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగుదాం ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పని చేస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడంలో మీరంతా సింహభాగం వహించాలన్నారు. కష్టపడి పని చేసే ప్రతి ఒక్క యువ నాయకుడికి పార్టీలో తగిన గుర్తింపు ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిల అండదండలతో రాజేంద్రనగర్ సర్కిల్‌లో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని అన్నారు. సాయిబాబా స్టేషన్ బుద్వేల్ ప్రాంతం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ముఖ్య నాయకులు, యువత పార్టీలోకి రావడం శుభపరిణామన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నాయకత్వం బలోపేతానికి కార్యకర్తల సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, శ్రీను, మోహన్, రాజు, బాల్‌రాజ్, ప్రసాద్, నవీన్‌కుమార్, హరీష్, శ్రీకాంత్‌యాదవ్, రాకేష్‌యాదవ్, నానిముదిరాజ్, లక్ష్మి, మాధురి, ప్రియాంక, రత్నమ్మ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్, నోముల రాముయాదవ్, రాజేష్‌యాదవ్, కొంపల్లి జగదీష్ నేత, భాస్కర్, వెంకటరమణ, అశోక్‌కుమార్, రిషి, సంతోష్, ప్రవీణ్, రామకృష్ణ, ఆనంద్, అనిల్, చిన్న, నాని తదితరులున్నారు.



## రాజేంద్రనగర్‌లోని కొన్ని చెరువుల అక్రమణలపై చర్యలు తీసుకునేలా చూడాలి

**- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్‌రెడ్డి**



గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ చెరువులు ఆక్రమణల విషయంలో చూపుతున్న ఎంపిక ధోరణిపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శనివారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి కేవలం 3--4 చెరువులు గురించి మాత్రమే ఫిర్యాదు ఇవ్వగా రాజేంద్రనగర్ అసెంబ్లీలో దాదాపు 25 చెరువులు ఆక్రమణలు, విధ్వంసానికి గురవుతున్న వాస్తవాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పల్లె చెరువు సమీపంలో పెద్ద ఎత్తున భూములు కొంతమంది ప్రభావశీలులు, అనుచరుల చేత ఆక్రమించబడ్డాయని అయినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఫిరంగి నాలా కూడా ఆక్రమణలకు గురైందని, అలాగే ఇటీవల శంషాబాద్ సర్వే నెంబర్ 725లో సుమారు 100 ఎకరాల భూమిని కొంత మంది బిల్డర్లు ఆక్రమించారన్నారు. ఈ అంశాలపై ఇప్పటి వరకు ఒక్క గంభీరమైన ఫిర్యాదు కూడా నమోదు కాలేదన్నారు. సాతంరాయిలోని పవిత్ర సీతారామ ఆలయ భూములు కూడా కొంత మంది వ్యాపారవేత్తల చేత ఆక్రమించడ్డాయని సమాచారం ఉన్నప్పటికీ అధికారులు మౌనం పాటిస్తున్నారని ఆరోపించారు. గగన్‌పహాడ్ ప్రాంతంలోని మామిడికుంట కూడా స్థానిక కంపెనీ యజమానుల ఆక్రమణలకు గురవుతున్నాయన్నారు. కానీ ఇప్పటి వరకు సరైన చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారన్నారు. కేవలం కొన్ని సరస్సుల సమస్యలనే ప్రాధాన్యతగా చూపిస్తూ మిగతా తీవ్రమైన ఆక్రమణలను పట్టించుకోకపోవడం లేదన్నారు. రాజకీయ పక్షపాతం లేకుండా అన్ని అక్రమ ఆక్రమణల సమానంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేని ప్రశ్నించినా లేదా వ్యతిరేకంగా మాట్లాడినా, వారిపై మానసికంగా ఆర్థికంగా ఒత్తిడి తీసుకువస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. రాజేంద్రనగర్ ప్రజలు పారదర్శకత, న్యాయం, చెరువులు , దేవాలయ భూములు, ప్రభుత్వ స్థలాలను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శంషాబాద్ లోని సర్వేనెంబర్ 626/1 హైడ్రా పరిధిలోకి వస్తుందన్నారు. కొన్ని ఆక్రమణలను కూలగొట్టారు ఉన్న ఇంటిని ఎందుకు కూల్చలేదు అది కూడా హైడ్రా పరిధిలోకి వస్తుంది కదా దేనికి సంకేతం అని శాసనసభ్యులుగా అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసినప్పుడు రాగా ద్వేశాలకు అతీతంగా పనిచేస్తానని ప్రమాణం చేశారు కదా మరి ఇదేమిటి అని ప్రజలు అడుగుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులు కూడా సర్వే చేశారు కానీ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు అని అన్నారు. నిన్న మొన్న వెలుగులోకి వచ్చిన వెయ్యి కోట్ల భూ కుంభకోణం పై ఇంతవరకు మీరు నోరు మెదపలేదు, ఇది ఎవరి కనుసన్నల్లో జరిగింది ఎవరెవరి ప్రమేయం ఉంది, ఎవరెవరికి ఎంత వాటా ముట్టింది అని ప్రజల ద్వారా మేము మీకు తెలియజేయుచున్నామన్నారు. అన్ని చెరువు పై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి ఆక్రమణల జాబితా విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై రాజకీయ సంబంధాలు చూడకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు పునరుద్ధరణ, శుభ్రత కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఫిర్యాదు వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ భూములు, చెరువుల రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతి నెల ప్రజలతో సమావేశమై సమస్యలపై నివేదిక ఇవ్వాలన్నారు.

# సిపిఎం నేత పెరుమాళ్ళు మృతి

**పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని, జిల్లా కార్యదర్శి నున్న డివిజన్ కార్యదర్శి బండి రమేష్ నివాళి**



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: నేలకొండపల్లి మండలంలోని రాజారాంపేట గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నేత పోతనబోయిన పెరుమాళ్ళు(65) ఆదివారం గుండెపోటుతో మరణించారు. ఆదివారం ఉదయం ఆయన తీవ్ర అసస్థకు గురి కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే పెరుమాళ్లను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య ఉన్నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతనబోయిన పెరుమాళ్ళు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. పార్టీ కార్యక్రమాలు ఏవి ఎక్కడ జరిగిన అలుపు సొలుపు లేకుండా హాజరై జెండా మీద ప్రగాఢ విశ్వాసాన్ని, అభిమానాన్ని, ఉద్యమ స్ఫూర్తిని చాటుకునేవారున్నారు. ఆయన తుది శ్వాస వరకు ఎర్రజెండా మీద ఎనలేని అభిమానంతో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఆయన ఆకస్మిక మరణం పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి తీరని లోటు అన్నారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, మందడపు మురళీకృష్ణ, కట్టేకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి తదితరులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ప్రొఫెసర్ నాగేశ్వరరావుని వేధించడం సరైంది కాదు

**ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్**



గండిపేట(క్రైం మిర్రర్): ప్రొఫెసర్ నాగేశ్వరరావుని వేధించడం సరైంది కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్ అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఒక విద్యావేత్త రాజకీయ జ్ఞాని, రాజకీయ విశ్లేషకుడు, మాజీ ప్రజా ప్రతినిధి, దేశంలోనే గర్వించదగ్గ ముఖ్యమైన సీనియర్ పాత్రికేయుడు, పార్టీలకతీతంగా సమాజంలో ఉన్నటువంటి అన్ని ప్రజాసంఘాల మద్దతుతో ఎమ్మెల్సీగా గెలిచి ప్రజలకు మంచి చేసిన వ్యక్తి , అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సిద్ధాంతపర మైనటువంటి విశ్లేషణాత్మక మైనటువంటి రాజకీయ విమర్శలను భారతదేశ చట్టాల పరిధిలో విమర్శిస్తూ అంతిమంగా ప్రజలకు మంచి చేయాలి, మంచి జరగాలి అనే గొప్ప సంకల్పంతో ప్రతినిత్యం ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తున్నటు వంటి పోరాట యోధుడు అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఏ రోజు కూడా బయటికి వచ్చి నేను వైశ్యున్ని అని ఎప్పుడు చెప్పలేదు, కులం ఇంటి లోపట ఉంచి బయట కేవలం సమాజం అనే కులంతో బతుకుతున్న ఒక గొప్ప వ్యక్తి, ఇలాంటి వ్యక్తిని వేధించడం కూడా సమాజానికి మంచి కాదు అన్నారు. అలాంటి వ్యక్తిని ఆంధ్రప్రదేశ్లోని కొందరు వేధించడాన్ని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడుగా తీవ్రంగా ఖండిస్తున్నాని బొడ్డు శ్రీధర్ తెలియజేశారు. ఈ విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్పందించి సోషల్ మీడియా వేదికగా వేధిస్తున్నటువంటి అల్లరి మూకల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

క్రైమ్ మిర్రర్

# రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సుద్ధపూసని అని నిరూపించుకునేందుకు దొంగ నాటకాలకు తెరలేపారు

--రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి




గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ చెరువులు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు, కబ్జాలకు గురవుతున్నాయని రిప్రెసెంటేషన్ ఇవ్వడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి ఎద్దేవ చేశారు. నేను సాంప్రదాయని సుద్ధపూస అని చెప్పినట్లుగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని కలిసి వినతిపత్రం అందజేసి చెరువులను, కుంటలను సుందరీకరించాలని కోరడం చూస్తుంటే తనపై తప్పు లేకుండా ముందు జాగ్రత్త పడుతున్నట్లు కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చాలాచోట్ల కబ్జాలకు గురవుతున్నాయి చాలా చెరువులను కూడా సుందరి కరణ చేయండి అన్ని చెరువులను కాపాడండి అని శుద్ధపూసలాగా ఈరోజు హైడ్రా కమిషనర్ రిప్రజెంటేషన్ ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నర్సాబాయ్ కుంటను మరి అప్ప చెరువు కూడా అభివృద్ధి చేయండి అని రిప్రజెంటేషన్ ఇచ్చాడంట. ప్రకాష్ గాడుకి ఇప్పటికైనా జ్ఞానం కలిగింది 20 సంవత్సరాల నుంచి రాని శ్రద్ధ ఈరోజు చెరువులను గుంటలను కాపాడాలని చెప్పడం సంతోషం అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించన ఇన్ని సంవత్సరాల తర్వాత ఇప్పుడు జ్ఞానోదయం వచ్చిందనుకుంటా చెరువులు కుంటున్న అభివృద్ధి చేయండి వాటిని సంరక్షించండి అని చెప్పడం చాలా ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఇప్పటివరకు నువ్వు అనుకుంటే తలుచుకుంటే రాజేంద్రనగర్ లో ఉన్న అన్ని చెరువులు అభివృద్ధి చేయడం సాధ్యమయ్యేదన్నారు. కానీ నీ నిర్లక్ష్యం వల్ల నీ చేతకానితనం వల్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గం దాదాపు అన్ని చెరువులో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నారని మండిపడ్డారు. దాదాపు 20 సంవత్సరాల నుంచి నువ్వు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో పని చేస్తూ నీకు కనీస అవగాహన కూడా లేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉందని అన్నారు. హైడ్రా కమిషనర్ కు రిప్రజెంటేషన్ ఎందుకు ఏమిచ్చావు దీని గురించి ఇచ్చావు అర్ధమవుతుందని శంషాబాద్ లో జరుగుతున్న భూ కుంభకోణాలను ఆధారాలతో సహా బయట పెడుతున్నాడు అని ఏ విధంగానైనా అణిచివేయాలని భయపెట్టాలని కుట్రలో భాగంగా నువ్వు చేస్తున్న ప్రయత్నాలకు ఇక్కడ ఎవ్వరు భయపడే వాళ్ళు లేరని గుర్తించుకోవాలని ప్రకాష్ గౌడ్ కి హెచ్చరించడం జరిగింది. నా కుటుంబానికి సంబంధించిన భూములు మళ్ళీ కంప్లైంట్ ఇస్తే ఆయన భయపడతారని అనుకుంటున్నావేమో గాని ఇక్కడ నీ వెర్రిచాష్టలకి భయపడే వాళ్ళు ఎవరు లేరన్నారు. అని కుండబద్దలు కొట్టడం జరిగింది. గతంలో 1987 సంవత్సరంలో మా తాత కొన్న భూమి వ్యవసాయ భూమిని ఉందని అన్యాయంగా తప్పుడు ఆరోపణలు దృశ్య ప్రచారాలు పోలీసుల అండదండలతో తన కుటుంబసభ్యుల భూములను ఫ్యాక్టరీని కూల్చడం జరిగిందన్నారు. మా తాతకున్న వ్యవసాయ భూమి అప్పట్లో మా తాత వ్యవసాయం చేయడం జరిగిందన్నారు. అనంతరం డెవలప్మెంట్ అయి ఆ భూములు ఆ భూములను కొన్ని షెడ్లేసి ఫ్యాక్టరీలను నిర్మించి చేయడం జరిగిందన్నారు. భూమి ఎఫ్టిఎల్ ఉంది బఫర్ లో ఉందని అన్యాయంగా షెడ్లని కూల్చడం అందులో నీ హస్తం నీ చేయి కూడా ఉందని నాకు తెలుసు అని అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నువ్వు మా భూములను కూడా కూలగొట్టే ప్రయత్నం ఆల్రెడీ చేశావన్నారు. సరే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది మాకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని మేము కోర్టులో కేసు వేయడం జరిగింది ఆ కేసు ఇప్పటికి కూడా పెండింగ్లో ఉందన్నారు. ఈరోజు నువ్వు ఏం చేస్తున్నావు వదిలేసి ఈరోజు హైడ్రాకు ఈ తోకల శ్రీనివాస్ రెడ్డి మీద ఫిర్యాదు చేయడం అన్నట్లుగా చేస్తూ నన్ను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నావ్ కానీ నీకు భయపడే వారు ఇక్కడ ఎవ్వరు లేరని గుర్తించుకోవాలని ఈ సందర్భంగా గట్టిగా హెచ్చరించడం జరిగింది. శ్రీనివాస్ రెడ్డి ఎక్కడ అక్రమాలు అవినీతికి పాల్పడేవాడు వ్యక్తి కాదు ఈ భారతీయ జనతా పార్టీలో ఉండే ప్రతి ఒక్కరు ఎవ్వరు కూడా అవినీతి అక్రమాలను ఎవరు చేయరని సందర్భంగా ప్రకాష్ గౌడ్ గారిని హెచ్చరించడం జరిగింది. నువ్వు హైడ్రాకి ఇయాల్సినవి ఏంటో నేను చెప్తా అంటూ కాలనీలో పార్క్ స్థలం 1000 గజాలు కబ్జా చేసి అపార్ట్మెంట్లో కట్టి నీ డ్రైవర్ పేరు మీద చేసుకున్నావో అక్రమంగా అది కూలగొట్టాలని ఫిర్యాదు చేయాలన్నారు. అది కూల్చాలని ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా మైలార్ దేవుపల్లి సర్వే నెంబర్ 156/1 లో ప్రభుత్వ భూములను అక్రమంగా లేఅవుట్లు చేసి అమ్ముకున్నావ్ కదా దానిపై కూడా ఫిర్యాదు చేయాలని హైడ్రా కమిషనర్ కి లెటర్ ఇవ్వు దానికి మేము సంతోషిస్తామన్నారు. గన్సీ మియాగూడా శంషాబాద్లో రైతుల భూములను అన్యాయంగా దౌర్జన్యం చేసి లాక్కొని గోల్డ్ స్టోన్ వ్యక్తితో కుమ్మక్కై కట్టిన అక్రమ గోదాన్లు ఉన్నాయి కదా అది కూల్చమని హైడ్రాక్ కమిషనర్ కి నువ్వు ఫిర్యాదు చెయ్ అన్నారు. ఇకపోతే నువ్వు ఇవ్వవా లేదా నేనే నీకు లెటర్ రాసి పంపిస్తా నువ్వు ఆ లెటర్ హైడ్రా కమిషనరంగనాథ్కి ఇవ్వు అని తెలియజేయడం జరిగింది. నువ్వు చేసిన అక్రమాలు అన్నయ్యలు చాలా ఉన్నాయి చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి ప్రభుత్వ భూములు అక్రమాలలో ని హస్తం లేదా అని సూటిగా ప్రశ్నిస్తున్నాను ఈరోజు ఎక్కడైతే ప్రభుత్వ భూములు వ్యవసాయ భూములు రైతు భూములు ఎక్కడైతే అక్రమాలు చేసిన వన్నీ లిస్టు చేసి నీకు పంపిస్తా నీకు దమ్ము ధైర్యం ఉంటే ఆ లిస్టును హైడ్రా కమిషన రంగనాథ్ కి అందజేయాలని సభాముఖంగా తెలియజేయడం జరిగిందన్నారు. ఏదో భయపెట్టే ఆలోచనలు చేయాలనుకుంటే భయపడేటోడు ఎవ్వడు లేడు. చాలా సంతోషం నీకు 20 సంవత్సరాల తర్వాత అభివృద్ధి చేయాలనుకుంటున్నావో మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి వ్యతిరేకం కాదు ఈరోజు అప్పచెరువు సుందరికరణ చేయాలంటున్నావ్? నీకు అభివృద్ధికి సహకరిస్తా పల్లె చెరువులో భూములు ఉన్నవాళ్లు ఏ కొన్ని ఏళ్ల నుంచి చెప్పులు అరిగేలా తిరుగుతే వారికి న్యాయం చేయలేవు సిగ్గు లేకుండా టిఆర్ఎస్ లో చేరినాడు మినీ ట్యాంక్ బండ్ చేపిస్తాను మాటిచ్చావ్ మరి భూస్వాములకు ఏం న్యాయం చేసావు వాళ్లకు డబ్బులు ఇప్పించి తగిన న్యాయం ఎందుకు చేయలేవు అధికారంలో ఉన్నావు కదా నీకేం చేతకాలేదా నీకు ఇలాంటివి చేతకాదు కానీ ఈరోజు నువ్వు చేసిన భూ కుంభకోణాలు బయటపడతాయని నీకు ఒక విషయం చెప్తున్నా భారతీయ జనతా పార్టీ శ్రీనివాస్ రెడ్డి అనే నేను కచ్చితంగా ఈరోజు నుంచి నియోజకవర్గంలో నువ్వు చేసిన అవినీతి అక్రమ కాలు బయటపెడతాం నువ్వు తిన్న ప్రజల సొమ్ము అంతా కకిస్తామని సభాముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నారా గూడెం మల్లా రెడ్డి, మల్లేష్ యాదవ్, గోల్కొండ ఇంచార్జ్ శ్రీధర్, రంగ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి, విజయ్ కుమార్, సందీప్, నిఖిల్, డివిజన్ ల అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అనేది బోగస్ ఓటర్ల ఏరివేతకే

**- మాజీ మంత్రి, ఎస్ఐఆర్ జోనల్ ఇంచార్జీ మర్రి శశిధర్‌రెడ్డి**

**రాజేంద్రనగర్ అసెంబ్లీలో ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు**





గండిపేట(క్రైం మిర్రర్): ఎస్ఐఆర్ అనేది బోగస్ ఓటర్ల ఏరివేతకే అని మాజీ మంత్రి, ఎస్ఐఆర్ జోనల్ ఇంచార్జీ మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ ఎస్ఐఆర్ కన్వీనర్ మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ సమావేశాన్ని పిఆర్ ప్యాలెస్‌లో ఆదివారం ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ అంటే దొంగ ఓట్లు ఉన్న వారు భయభ్రాంతులకు గురవుతున్నారని అసలు ఓటు హక్కు ఉన్న వారు ఎస్ఐఆర్ అంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఓటరు లిస్టులో ఉన్న పేరు మ్యాపింగ్ ద్వారా నిర్ధారణ చేసుకోవడమే ఎస్ఐఆర్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అకారణంగా ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఎస్ఐఆర్ వల్ల తొలగించబడదని ఆయన అన్నారు. ఒక ఓటరు ఇతర జిల్లా నుంచి నగరానికి వచ్చి ఉంటే అటువంటి వారికి బీజేపీ ఎస్ఐఆర్ సలహా కేంద్రాలు సరైన అవగాహన కల్పించి వారి పేర్లను ఓటరు జాబితాలో వారు ప్రస్తుతం ఉన్న నియోజకవర్గం, డివిజన్, బూత్‌లలో చేర్చడం జరుగుతుందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. బీఎల్‌వోలు ప్రతి ఇంటికి కనీసం మూడుసార్లు వెళ్లి ప్రతి ఓటరు వివరాలను వ్యక్తిగతంగా ధృవీకరిస్తారన్నారు. ఇప్పటికే ఓటరుగా ఉన్న వారు తమ వివరాలను ధృవీకరించుకోవడానికి కొత్త ఓటర్లు నమోదు కోసం ఫామ్--6 నింపాలన్నారు. లేదంటే తొలగించడానికి, మార్పులు చేర్పుల కోసం ప్రత్యేక ఫారాలను నింపాలన్నారు. ఈసీ చివరిగా 2002--2004 మధ్య చాలా రాష్ట్రాల్లో ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించిందన్నారు. ఆ రివిజన్‌ను కూడా ఇప్పుడు పరిగణనలోకి తీసుకోని పోల్చి చూస్తారన్నారు. చివరి ఇంటెన్సివ్ రివిజన్ జాబితాలో తమ పేర్లు లేనివారు లేదా వారి తల్లిదండ్రుల పేర్లు లేనివారు తమభారత పౌరసత్వం, వయస్సును రుజువు చేసే పత్రాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించిన తర్వాత అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి విచారించి పరిష్కరిస్తారన్నారు. అన్ని అభ్యంతరాలు పరిష్కరించిన తర్వాత తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నారాగూడెం మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, గోల్కొండ ఇంచార్జ్ వై.శ్రీధర్, కొమురయ్య, బొక్క బాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, వనితరెడ్డి, సదానంద్, కాడెం సుధాకర్, జయనంద్‌రెడ్డి, బాబురావు, నిఖిల్, విక్రమ్‌చారి, రవి, వెంకటేష్, సందీప్‌ముదిరాజ్, ఆనంద్, వెంకట్‌రెడ్డి, సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్‌గౌడ్, పద్మావతి, సరితరెడ్డి, అనురాధ, కవిత, స్వప్నారెడ్డి, అమర్, శ్రీనివాస్, విజయ్, శివ, షేక్‌భాషా తదితరులు పాల్గొన్నారు.